పెద్ద కథ:

# తారుమారు

— ఎన్. లలితా బాబూరావు

"ఏమేవ్! ఎక్కడ వున్నావు? కొంప మునిగింది" అంటూ కుర్చీలో కూలబడ్డారు రఘుపతి. అతడి చేతిలో టెలిగ్రామ్ జారి పోయింది.

"ఏం జరిగిందండీ?" అంటూ పూజా మందిరంలోంచి ఇవతలకు వచ్చింది పార్వతి కంగారుగా.

"రుక్మిణి భర్త పోయాడు."

"అయ్యో భగవంతుడా .... ఎంత పని చేశావు" అంటూ నెత్తీ నోరు కొట్టుకుంది, ఆడబిడ్డకు కలిగిన కష్టానికి పార్వతి.

వెంటనే వాళ్ళు రుక్మిణిని చూసేందుకు వైజాగ్ నుంచి ఒంగోలు వెళ్ళారు.

* * *

కారు దిగిన అన్నా వదినలను చూసి పొంగే దుఃఖాన్ని ఆపుకోలేక వదినగార్ని కౌగలించుకొని భోరున ఏడ్చింది రుక్మిణి.

"అన్నయ్యా, ఇంత చిన్న వయసులోనే భగవంతుడు ఎంత అన్యాయం చేశాడో చూడన్నయ్యా" అంటూ మళ్ళీ బావురుమంది. రుక్మిణి కూతురు మాధవి వెక్కి వెక్కి ఏడుస్తుంటే ఓదార్చింది పార్వతి. అక్కడ చేయవలసిన తతంగమంతా పూర్తిచేయించి, "ఇక ఇక్కడ వుండి చేసేదేముందమ్మా! భగవంతుడు చిన్నచూపు చూశాడు, మన ఇంటికి వెళదాం రామ్మా." అన్నాడు రఘుపతి.

"అన్నయ్యా! ఇక నా బిడ్డకు తల్లి తండ్రీ మీరే." అంటూ దుఃఖించింది రుక్మిణి.

"దుఃఖించి లాభంలేదమ్మా, ఆరోగ్యం చెడుతుంది. మాధవి దిగులు పడుతుంది. ముందు మనం వైజాగ్ వెళదాం. ఇక్కడి ఆస్తివిషయాలు మన దివాన్ చూస్తాడు."

* * *

మాధవి, బావ మదన్‌తో కబుర్లలోను, చదువులోను పడి తండ్రి బెంగ మరచింది. రుక్మిణి కూడా కొంత తేరుకుంది. అన్నా వదినల ఆదరణలో మామూలు మనిషవగలిగింది.

"చూడు రుక్మిణీ! మీ ఆస్తి అంతా రెండు లక్షలకు అమ్మి సొమ్ము తెచ్చారు దివాన్. ఆ సొమ్ము ఏం చేయమంటావు?"

"అన్నయ్యా! నాకు నీకూ కూడా పదిమంది లేరు. ఏదయినా మదన్, మాధవీల కోసమేగా? నీ ఇష్టం! ఏది చేస్తే బాగుంటుందో అదే చెయ్యి" అంది రుక్మిణి.

"ఏమిటి? వదినా? అన్నా చెల్లెళ్ళిద్దరూ పెళ్ళి మాటలు మాట్లాడుకుంటున్నారా?" అంది అక్కడకు వచ్చి కూర్చుంటూ పార్వతి.

"అంతా నీ తరువాతేనమ్మా! నువ్వు లేందే పెళ్ళి మాటలా?" అంది రుక్మిణి.

"కాదు వదినా! మాధవీ మదన్‌లకు త్వరలోనే పెళ్ళి చెయ్యాలని వుబలాటంగా

వుంది నాకు, అంది నవ్వుతూ పార్వతి.

ఆ.... ఆ... అలాగే. అందుకేగా ముందుగానే కోడల్ని కాపురానికి తెచ్చుకున్నావ్" అంది రుక్మిణి నవ్వుతూ. ఆ మాటకు రఘుపతిగారు చిరునవ్వుతో వెళ్ళిపోయారు. అప్పుడే కాలేజీ నుంచి వచ్చిన మదన్, మాధవీలు అక్కడకు వచ్చారు.

"ఏమిటత్తయ్యా! అంతగా నవ్వుతున్నావు" అన్నాడు.

"ఏముంది బాబు! మీ అమ్మ నీ పెళ్ళి చెయ్యాలంటుంది."

"అట్లాగా" అంటు నవ్వుతూ మాధవి వంక చూసి వెళ్ళిపోయాడు మదన్. మాధవి కూడా సిగ్గుగా లోనికి వెళ్ళిపోయింది.

* * *

రెండేళ్ళు గడిచాయి.

రుక్మిణి డబ్బుతో కొన్న కంపెనీ కాకుండా రఘుపతిగారి మిగిలిన కంపెనీలు కూడా చాలా లాభించాయి. దానధర్మాలకు మారు పేరయిన రఘుపతిగారు, మరీ విపరీతంగా దానధర్మాలు చేస్తున్నారు. ఆ సమయంలో టెలిగ్రాం వచ్చింది. హడావిడిగా టెలిగ్రాం చూసి రఘుపతిగారు నోటిమాట లేకుండా వుండిపోయాడు.

ఇరవై ఏళ్ళనాటిసంఘటన ఆయన కళ్ళకి కట్టినట్లగుపించింది. తన రెండవ చెల్లెలు వరలక్ష్మి. ప్రేమించి పెళ్ళిచేసుకోడం, అది తండ్రి కిష్టంలేక ఇల్లు వెడలగొట్టడం, పెళ్ళికూతురుగా కన్నీళ్ళతో ఇల్లు వదలి వెళ్ళిన ఆనాటి చెల్లెలు, ఈనాడు మళ్ళీ ఆ కన్నీళ్ళతోనే వస్తున్నది. అది మదిలో మెదిలేసరికి రఘుపతి నిలబడలేక కుర్చీలో కూలబడ్డాడు. ఆనాడు తండ్రికి భయపడి చెల్లెలకు ఏ సాయం చెయ్యలేకపోయారు. ఏం చేయడానికైనా, ఆమె ఎక్కడ ఉందో తెలియక బాధ పడ్డాడు. కాని ఇపుడు తను చేయవలసిందింకేమి లేదు. చెల్లెలను కంటికి రెప్పలా చూసుకోవా లనుకొన్నాడు.

* * *

రైల్వే స్టేషన్‌కు రఘుపతిగారు వెళ్ళారు. రైలు దిగిన చెల్లెలను చూసి దుఃఖమాగలేదాయనకు.

"అన్నయ్యా!" అంటూ ఆయనమీద వాలిపోయింది వరలక్ష్మి.

"ఆమెను సముదాయిస్తూ ప్రక్కనే ఏడుస్తూ నుంచున్న అమ్మాయిని చూసి –

"లక్ష్మి ఇది నీ కూతురా? అచ్చు వాళ్ళ నాన్నలాగే వుంది" అన్నారు.

"అన్నయ్యా, నీకింకా ఆయన రూపం గుర్తుందా?" అంది బాధగా.

"అలాగనకమ్మా నేను నిస్సహాయుణ్ణయి, ఆనాడే మీకే సహాయం చేయలేకపోయాను గాని నువ్వన్నా, నీభర్తన్నా నాకేం కోపం లేదు. ఇక ఇప్పుడా సంగతెందుకులే. ఒక్కర్తేనా అమ్మాయి" అన్నారు.

"అవునన్నయ్యా! దానిపేరు ఇందిర" అంది. అంతా కారులో కూర్చుని ఇంటికి బయలుదేరారు.

దారిలో మాటల్లో, అక్క రుక్మిణి భర్త పోయాడనీ తన తండ్రీ పోయారనీ, అన్న రఘుపతికి లేక లేక ఒక పిల్లాడు కలిగాడనీ తెలుసుకుంది. వరలక్ష్మి. అక్క రుక్మిణికి తన గతే పట్టినందుకు దుఃఖించింది. కారు యిల్లు చేరింది.

ఇల్లు చేరిన వరలక్ష్మినీ, ఇందిరనూ, ఇంట్లో వాళ్ళంతా చుట్టుముట్టి బావురుమన్నారు.

ఇందిరను కాలేజిలో జాయిన్ చేశారు. మాధవీ, ఇందిరలు సరదాగా కాలం గడుపుతున్నారు. ఇందిర బెంగమరచింది. మదన్ ఇందిరతో చనువుగా వుండడంవల్ల ఆమె మరోలా భావించి మదన్‌ని ఆరాధిస్తోంది.

ఆ రోజు మాధవీ మదన్‌లు తోటలో

కూర్చున్నారు.

"మాధవీ ఇక ఎంతకాలం ఇలా?" అన్నాడు మదన్ ఆకులు తుంపుతూ.

"బావా! పెద్దలున్నారుగా, నన్నడిగితే ఏం లాభం" అంది మాధవి

"నిన్ను గాక ఎవరినడగనూ." అంటు మాధవిని ఒళ్ళోకి లాక్కున్నాడు మదన్. ఆమె పెనుగులాడి, "పో బావా! అమ్మతో చెపుతానుండు." అని కిలకిలా నవ్వుతూ పారిపోయింది.

"చెప్పు చెప్పుతావనే అలా చేశా," అంటూ వెళ్ళిపోయాడు మదన్.

అదే సమయంలో అక్కడకు వచ్చిన ఇందిర వాళ్ళిద్దర్నీ చూసి నిర్ఘాంతపోయింది. "ఇంకానయం నాకోరిక బావకు తెలిపాను కాదు సిగ్గుచేటు, మాధవి అదృష్టవంతురాలు. బావను భర్తగా పొందబోతోంది. ఇక ఇక్కడ వుండలేను. నాలో ఈర్ష్య జనిస్తున్నదా? ఛీ....ఛీ.... అలా ఎప్పటికీ జరగదు. నా పిచ్చిగాని. ముందునుంచీవున్న మాధవికి దక్కక, నిన్నకాక మొన్న వచ్చిందానికి నాకెలా దక్కుతాడు బావ" అనుకుంది ఇందిర. ఆరాత్రి నిదుర పట్టక అటూ యిటూ దొర్లింది ఇందిర.

* * *

మర్నాడుదయం అందరూ కాఫీలు త్రాగుతున్నారు. రఘుపతి, చెల్లెళ్ళవంక చూసి "ఏమమ్మా! రత్నమ్మా! లక్ష్మమ్మా! మీకుమార్తెలు రత్నాలు. నాకు మరో కుమారుడుంటే బాగుండునుకాని లేడు. అంచేత మంచి వరుణ్ణి చూస్తే రెండు పెళ్ళిళ్ళూ ఒకసారే చేసెయ్యవచ్చు" అన్నారు.

"వేరే సంబంధ మెందుకన్నయ్యా! మా ఆడబిడ్డ కొడుకున్నాడు. వాళ్లు రెడీగానే వున్నారు" అంది వరలక్ష్మి.

"అయితే ఇకనేం వరుడు సిద్ధంగావున్నప్పుడు ముహూర్తం పెట్టేస్తున్నామని వ్రాయండి." అన్నారు రఘుపతి.

మనసు బాగుండక ఇందిర కార్లో బీచ్‌కి బయలుదేరింది. పరధ్యాన్నంగా కారు నడుపుతోంది. ఎదురుగా ఒక యువకుడు రోడ్డు కడ్డుగా నడుస్తున్నాడు. "ఏమిటీ? పిచ్చాడా? లేక తాగుబోతా? ఎంత హారన్ మ్రోగించినా కదలడేం?" అనుకొంటు కారాపి చిరాగ్గా అతనివంకచూస్తూ "ఏయ్! మిష్టర్! బ్రతకాలని లేదా? చావడానికి నా కారే దొరికిందా?" అంది ఇందిర.

"చావాలనుకున్నా మీలాంటివాళ్ళకి చావు రాదు. మాబాధ మీలా కార్లలో తిరిగే వాళ్ళకి చెప్పినా అర్థం కాదు. మీదారికి అడ్డు వచ్చినందుకు క్షమించండమ్మా!" అంటూ ప్రక్కకు తప్పుకున్నాడు.

"ఎవరో పాపం అభాగ్యుడు! చదువు సంస్కారం వున్నవాడులా వున్నాడు. ప్రేమలో చిక్కుకొని విఫలమై వుంటాడు. ప్రేమకు విలువివ్వ కూడదు. సాధించాలి లేదా ఆరాధించాలి." అనుకొంటూ కొంత దూరం పోయింది. ఇద్దరు పిల్లలు ఎదురుగా వస్తున్నారు. కారుకు అడ్డంగా వచ్చినందుకు సడన్ బ్రేక్ వేసి, కారు దిగి, "ఏం అమ్మాయిలు? ఎక్కడకు వెళతారు? ఎవరు మీరు?" అంది ఇందిర.

"మేము మోహన్ చెల్లెళ్ళమండీ! మా అన్నయ్య రెండురోజులుగా ఇంటికి రావడం లేదు. అతన్ని వెదుకుతూ బయలుదేరామండీ!" అన్నారు వాళ్ళు.

"ఇదిగో! డబ్బుతీసుకోండి." అంది ఇందిర

"అమ్మో! డబ్బు తీసుకొంటే అన్నయ్య చంపేస్తాడు" అన్నారు.

"పాపా మీ ఇల్లుచూపించండి." అంది ఇందిర ఆ పాప చెయిపట్టుకొని కారుదగ్గరకు తీసుకెళుతూ. పిల్లలు సంతోషంతో కార్లో

కొన్నారు. పిల్లలు చూపిన ఇలువద్ద కారాపి ఇంకా మీ అన్నయ్య రాలేనట్టుంది అంది."

"అవునండీ, మా అక్కకూడారాలేదు ఇదీ అన్నయ్య కోసమే వెళ్ళింది." అన్నారు

అంతలోనే పెద్దమ్మాయి రాధ నీరసంగా కాళ్ళీడ్చు కుంటూవచ్చి, గుమ్మంల్లో కళకళ్ళాడుతూ నుంచున్న ఇందిరనూ కళ తళ్ళాడుతున్న కారును చూసింది. తన చెల్లెళ్ళు ఏం చేసారో అనుకుని "అమ్మాగారు! వాళ్ళేమన్నా చేసుంటే క్షమించండి ఆకలికి ఓర్చుకోలేక"

"ఎందుకమ్మా! వాళ్ళనంత తేలికచేసి మాట్లాడతావు. నేను డబ్బిస్తానన్న పుచ్చుకోలేదు. మీ అన్నయ్య నాకయినా కనుపించాడా," అంది ఆమెను దగ్గరగా తీసుకొని.

"లేదమ్మా! ఉద్యోగంకోసం మొన్ననగా వెళ్ళాడు ఇంత వరకూ రాలేదు. మా అన్నయ్య యమ్. ఏ చదివాడు కాని ఉద్యోగం దొరకటంలేదు" అని చెప్పింది. ఏడుస్తూ అసలే జాలిగుండెగల ఇందిర ఆ పసివాళ్ళను ఓదార్చి తన బాధ మరచింది. వాళ్ళకు సహాయం చేయాలనుకుంది. అంతలోకే కాళ్ళీడ్చు కొంటు వచ్చేడు మోహన్.

ఇందిరను చూశాడు. ఇంతకు ముందు దారిలో కారులో కనుపించినామెగా గుర్తుపట్టి తన ఇంటికి ఎందుకొచ్చిందా అనుకొన్నాడు. "నమస్కారమండీ! తమలాంటివారు రాదగిన చోటు కాదిది" అన్నాడు మోహన్.

"పరవాలేదు. నాకు నమస్కారం దేనికి? నేను మీకంటె చిన్నదాన్ని. నన్ను ఇందిరా అనండి చాలు." అందామె.

"అమ్మా! రాధా! వారికి కుర్చీ వేయి" అన్నాడు.

"వద్దులెండి. మీ సంగతి మీ చెల్లెళ్ళ

# నిశాచరుని డైరీ

—చంద్రమోహన్

ధర్మార్థ కామ మోక్షాన్ని సులభంగా
విశదీకరించారు
వేదాలు శాస్త్రాలు పుక్కిట పట్టిన పండితులు
ఋగ్వేదానికి యజుర్వేదానికి భాష్యం చెప్తూ
శ్రాద్ధాన్ని పాణిగ్రహణాన్ని షికాసుల్లోంచేసి
దశావతారాల్లో మూడో అవతారం ఎత్తారు
మార్జాల జపంతో శ్రేష్ఠులు
హఠయోగపు కుహనాస్వాములు
ఘోటక బ్రహ్మచారులు
నోట్లో కబళం గూట్లో దీపం
తంబళ్ళ జోస్యంతో పందిని నందినిచేస్తూ
రేగుచెట్టు భాగవతాలాడారు
తంజావూరు సత్రంలో
వాడకో మఠాధిపతి ఊరికోపీఠాధిపతి
ప్రతిబింబవాదాలు పునశ్చరణమంత్రాలు
కులజాడ్యాన్ని మతరోగాన్ని
సమాజానికి పంచి పెడుతున్నారు.
క్యాపిటలిజం తంత్రం సోషలిజం వశీకరణ
మంత్రం
వందెకరాల ఆసామి ప్రజానాయకుడయ్యాడు
ఆరుగంటలకు గాంధీస్మారికోపన్యాసం
ఏడుగంటలకు బ్రాందీషాపు ప్రారంభోత్సవం
సంస్కృతీ సభ్యతలపై సుదీర్ఘోపన్యాసంచేసి
అలసట తీర్చుకుంటున్నాడు
క్యాబరే డ్యాన్సరు వంపుల్లో
అందుకే శాంతియుత పంథాల్లో
సమ సమాజ నిర్మాణానికి
సామ్యవాద శిలాక్షరాలు చెక్కిన
నావంటి సామ్యవాదులు
పీడకలలు కంటున్నారు.

ద్వారా విన్నాను. మీరు చదువుకున్నవారు. ఇలా తిరిగితే ఉద్యోగ మెవరిస్తారు ?" అంది ఇందిర.

"ఏం చేయనండీ ! ఉద్యోగంకోసం తిరిగి తిరిగి నా కాళ్ళు బలపా లయ్యాయి. తిండి లేక చెవులు కూడా వినిపించక ఇందాక మీ కారుకి అడ్డంపడ్డాను. నా బట్టల్ని, నన్నూ చూసి ముష్టివాడనుకొని వుంటారు ఏంచేయ మంటారు చెప్పండి ?"

"నాతోరండి. మీకు ఉద్యోగమిప్పిస్తాను." అంది ఇందిర.

"నిజంగానా లేక నన్ను ఎగతాళిచేస్తున్నారా ?" అన్నాడు మోహన్.

"ఛ.... ఛా ... తప్పుకదూ కష్టాల్లో వున్న మిమ్మల్ని ఎగతాళి చేస్తానా ? రేపురేడీమేడ్ డ్రస్ కొనుక్కొని అది వేసుకొని, ఉదయమే ఆఫీసుకురండి" అంటూ ఆఫీసు అడ్రసు ఇచ్చింది ఇందిర.

* * *

మర్నాడు మోహన్‌తో, ఇందిర తన మామయ్య ఆఫీసు రూమ్‌లోకి వెళ్ళింది. "మామయ్యా ! మీరు నామాట కాదనరనే నమ్మకంతో పాపం నిలువనీడైనా లేని ఈ యువకునికి, ఏదో దారి చూపిస్తానని తీసుకొచ్చాను. యమ్. ఏ. పాసయ్యేడు." అంటూ మోహన్ దీనస్థితిఅంతా చెప్పింది.

"కూర్చోవోయి! ప్రస్తుతం ఖాళీలులేవు కాని మా ఇందిర చెప్పింది కనుక నా పెర్సనల్ సెక్రెటరీగా వేస్తున్నాను. జీతం ఐదు వందలు. ఏమంటావ్" అన్నారు రఘుపతి.

"మీ మేలు జన్మజన్మలకూ మరచిపోను" అన్నాడు మోహన్ కృతజ్ఞతా పూర్వకంగా; ఇందిరవంక చూస్తూ—

"దానిదేముంది, నీకు పని యిచ్చి, నాకు శ్రమ తగ్గించుకొన్నాను. రేపు మంచిదే. పనిలో జాయిన్ అవ్వు. మాఆవరణలో ఒక యిల్లు ఖాళీగా వుంది. నువ్వు దాంట్లో వుండవచ్చు." అని ఇందిర వంకచూసి, "ఏమ్మా ! నేను చేసింది నీకు తృప్తిగా వుందా ?" అన్నారు నవ్వుతూ.

"నా మాట దక్కించినందుకు చాలా థాంక్సు మామయ్యా !" అంది ఇందిర సంతోషంగా. మోహన్ ఆ ఇద్దరి వద్దా శెలవు తీసుకొని వెళ్ళిపోయాడు.

* * *

అడ్వాన్సుగా యిచ్చిన డబ్బుతో కొన్ని సామాన్లు, పిల్లలకు బట్టలు కొని, యజమాని చెప్పిన ప్రకారం క్రొత్త ఇంటికి వచ్చేశాడు మోహన్. "భగవాన్ ! దయామయుడవు. ఎన్ని కష్టాలు పడినా యాభై రూ. ఉద్యోగం దొరికింది కాదు. ఏ కష్టమూ లేకుండా అయిదొందలు రూ. ఉద్యోగం దొరికింది. ఇందిర తనకింత సాయం ఎందుకు చేసినట్లూ. ఆమె నన్ను ప్రేమించటం లేదుకదా." ఇలా ఆలోచిస్తుండగనే ఇందిర అక్కడకు వచ్చింది.

"నించున్నారే ? రండి. కూర్చోండి." అని ఆహ్వానించాడు

"ఈ పూట కేరేజి పంపుతాను. రాత్రికి వంట చేసుకోవచ్చు. ఈ మాట చెప్పిపోదామని వచ్చాను." అంది ఇందిర.


"ఏమోనండి ! మీ ప్రేమాభిమానాలకు వుక్కిరిబిక్కిరయి పోతున్నాను. మీ ఋణం ఎలా తీర్చుకొంటానో ;" అన్నాడు.

"ఎమ్. ఎ. చదివిన మీ కిది ఎమంత గొప్ప విశేషం కాదు. మరీ నన్ను పొగిడేయకండి." అంది ఇందిర.

"మీ మేలు మరువగలనా ? ఈ ఋణం ఏమిచ్చి తీర్చుకోగలనూ" అన్నాడు మోహన్.

మీరేం బాధపడకండి. నాకు అన్నయ్యలు లేని లోటు మీరు తీర్చారు. మీ ముగ్గురు చెల్లెళ్ళలో నన్నూ కలుపుకోండి" అంది.

"అమ్మా ఇందిరా ! నాకు నల్గురుచెల్లెళ్ళు




సరేనా?" అన్నాడు మోహన్.

* * *

ఇందిర అదోలా వుంటోందని తల్లి కనిపెట్టింది. ఇందిర తల నిమురుతూ "ఇందూ! ఈ మధ్య అలా గుంటున్నావేం? వారం రోజులుగా చూస్తున్నాను. అడిగినా చెప్పవు. ఏమిటమ్మా!" అంది లక్ష్మి.

"ఆ ..ఏమీ లేదమ్మా! కొంచెం ఒంట్లో బాగా లేదు." అంది.

"సరే అత్తయ్యకు లెటర్ వేస్తాను మాధవి పెళ్ళితోనే, నీకు జగన్ బావకు పెళ్ళి చేస్తాం."

"వద్దమ్మా! ఆపనిమాత్రం చెయ్యకు బావను నేనెప్పుడూ ఆదృష్టితో చూడలేదు. ఒకచోట పుట్టి పెరిగాం. బావను అన్నగానే భావించాను" అంది ఇందిర.

"అలా అంటే లాభంలేదు అత్తయ్యకు మాటిచ్చాను. మేనత్త మేనమామ పిల్లలు మీరు మనసు మార్చుకో."

"నన్ను బాధించకు. అమ్మా! భారత స్త్రీ ఒక్కసారే. ఒకరినే ప్రేమించగలదు. కాని సమయానుకూలంగా మనసు మార్చుకోడం కష్టం." అంది ఇందిర దుఃఖాన్ని ఆపుకుంటూ.

"నువ్వనేదేమిటమ్మా! ఇదివరకే నువ్వు ప్రేమించావా? ఎవరతను? చెప్పు. అతన్నే చేస్తాను."

"లాభం లేదమ్మా ఆ అదృష్టం నాక దక్కలేదు." అంటూ తను మదన్ న ప్రేమించినట్లూ మాధవితో మదన్ ప్రేమ కలాపాలూ తల్లికి చెప్పి భోరున ఏడ్చిం ఇందిర.

"పిచ్చితల్లీ! మదన్, మాధవిలకు పెళ్ళి చిన్నప్పుడే నిర్ణయించారట. అది నీకు తె యదా తల్లీ! ఇప్పుడేమిటి చేయడం."

"అమ్మా! నువ్వు అడిగావు గను చెప్పాను. దయచేసి ఈ విషయం బై పడనీయకు నా పెళ్ళిమాట ఎత్తకు. నన్నిల

బ్రతికనియి."

"ఇంతేనా తల్లీ! నీ సంతోషం చూదామని కదా నేను జీవించి వున్నది."

"అమ్మా! నా హృదయంలో మరొకరికి తావు లేదు. నేను బావను ఆరాధిస్తూ జీవించగలను."

"సరే తల్లీ. నీ ఇష్టం. నువ్వు బాధపడకుండా తిరిగితే అదే చాలు." అంటూ అక్కడనుంచి వెళ్ళిపోయింది విచారంతో లక్ష్మి.

* * *

మోహన్ పెర్సనల్ సెక్రెటరీ అయినా అన్ని పనులు తనే స్వయంగా చూస్తూ యజమాని మెప్పు పొందాడు.

మాధవికి లేనివాళ్ళంటే గిట్టదు. మోహన్ అంతస్తు పెరిగినా, మొదట అతను వచ్చిన పరిస్థితే ఆమె గుర్తుంచుకొని చులకనచేసేది. ఇందిర మోహన్ ఇంటికి వెళ్ళడం, వాళ్ళు యిక్కడకు రావడం మాధవికి చిరాకు.

* * *

"వరలక్ష్మీ! మీ ఆడబిడ్డకు కబురుచేయి. దగ్గర్లోనే ముహూర్తాలున్నాయి పెట్టేద్దాం" అన్నారు రఘుపతి.

"అన్నయ్యా! ఇందిర ఇంతట్లో పెళ్ళి వద్దంటోంది." అంది.

"అంతేనా లేక జగన్ని చేసుకోవడం ఇష్టం లేదా" అన్నారు.

అన్నగారి సూక్ష్మబుద్ధికి ఆశ్చర్యపోయి తడబడుతూ "ఏమో అన్నయ్యా! దానికి నీలాగే పేదా, సాదా అంటుంది. ఆఫీసు కాగితాలు అవీ తప్ప మిగతావి పట్టించుకోదు."

"సరే తొందరేముంది, ముందు మదన్ మాధవిల పెళ్ళి జరిపించేద్దాం" అన్నారు రఘుపతి ఆలోచిస్తూ.

* * *

అనుకున్న ప్రకారం పెళ్ళి పనులు పూర్తి అయినాయి. మదన్ మాధవిలు హుషారుగా తిరుగుతున్నారు. వరలక్ష్మి, కుమార్తె పెళ్ళి విషయం బెంగగావున్నా, బాధ బయట పడనీయకుండా పెళ్ళి పనులు చూస్తున్నది.

ఇందిర మనసు ఎంత వద్దన్నా బావకు పెళ్ళి అయిపోతుంది. ఇక నాకేం మిగలదు. బావను మనసులో ఆరాధించడం సాధ్యమేనా? అని ఆలోచిస్తు మోహన్ ఇంటికి వెళ్ళింది. అప్పుడే అక్కడకు వచ్చాడు మోహన్. అతడికి తన బాధంతా చెప్పింది ఇందిర. అతడుచాలా విచారించాడు కాసేపు కూర్చుని వెళ్ళింది ఇందిర.

* *

పెళ్ళి రేపనగా పార్వతమ్మ గారికి ఒంట్లో బాగుండలేదు. పూజ చేసుకుంటానికి పూజా మందిరంలోకి వెళ్ళి ఆమె ప్రాణం వది లేసింది. అంతా శోక సముద్రంలో మునిగిపోయారు. అలా దైవ ప్రార్థనలో ప్రాణాలు వదిలిన భార్యను తలచుకుంటు కుమిలి పోయాడు రఘుపతి. పెళ్ళి ఆగిపోయింది. ఎవరి మటుకు వారు నిర్జీవులయి పోయారు. లక్ష్మి ఆడబిడ్డ, ఆమె భర్త, కొడుకు జగన్ కూడా పరామర్శకు వచ్చి, పది రోజు లుండి వెళ్ళారు. విచారాలతో మూడు నెల్లు గడిచాయి.

* * *

జగన్ అందగాడు. విలాసపురుషుడూను. చనువుగామాట్లాడే అమ్మాయిలంటే ప్రాణం ఇస్తాడు. ఇందిర తనతో మాట్లాడదు. ఎక్కడకు రమ్మన్నా రాదు. అదే జగన్‌కు కోపం. మాధవి మాత్రం జగన్‌తో చనువుగా వుండేది. జగన్‌తో బాతాకాని వేసేది. ఆ రోజు సినిమా మాటలు మాట్లాడుతున్న మాధవి జగన్‌లు ఇందిర అటు రావడం చూసి "ఇందూ, ఇటురా. సినీ హీరో, హీరోయిన్‌లలో, నీ అభిమాను లెవరూ?" అన్నాడు జగన్ సిగరెట్టు పొగ రింగురింగులుగా వదలుతూ.

(మిగతా వచ్చే సంచికలో)